అల్లుడి కోసమే ఫార్మా గిల్లుడు



Directors & Key Managerial Personnel of Maxbien Pharma

Current Directors & Key Managerial P

DIN	Director Name
*****7891P	DIVYA MAYUR SINGAM
02346159	VASU BABU VAJJA
07334644	SATYANARAYANA REDDY GOLUGUR
09040716	DUMPA BHARATH REDDY

Directors & Key Managerial Personnel of Neopride Pharmaceuticals

Current Directors & Key Managerial Personnel

DIN	Director Name
00340886	SRI RAMA REDDY GOLUGURI
00340957	GOLUGURI VENKATA REDDY
00341023	GOLUGURI RAMAKRISHNA REDDY

గొలుగూరి సత్యనారాయణరెడ్డి, బంధువుల పేరుతో నమోదైన కంపెనీలు

..అనేక కంపెనీలు

మొదటిపేజీ తరువాయి...

కొందరు నేతలే చెప్పుండడం విస్తుగొలుపుతున్నది. ముందుగా ఇక్కడ 1500 ఎకరాల్లోనే ఫార్మా క్లస్టర్ ఏర్పాటు చేయాలనుకొని భూసేకరణ మొదలుపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, దాన్ని 3వేల ఎకరాలకు పెంచాలని తాజాగా నిర్ణయించినట్టు తెలిసింది. ఇందులో వీలైనంత ఎక్కువగా ప్రభుత్వ భూమే ఉండాలని చూస్తున్నట్టు సమాచారం. దగ్గరలో పేద రైతుల, గిరిజనుల భూములు ఉండడంతో వాటిని కూడా సేకరించాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది. అదీగాక రాష్ట్రంలో ఇప్పుడు అత్యంత వేగంగా పనులు జరుగుతున్న క్లస్టర్ కూడా కొడంగల్ ఫార్మా క్లస్టరేనని అధికారులే చెప్తున్నారు.

తక్కువ సమయంలోనే కంపెనీలు

సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కగానొక్క కూతురు నైమిషారెడ్డికి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరానికి చెందిన సత్యనారాయణరెడ్డి గొలుగూరితో పెళ్లయ్యింది. ఈ దంపతులు డైరెక్టర్లుగా కొన్ని కంపెనీలు ఉంటే, రేవంత్‌రెడ్డి అల్లుడు సత్యనారాయణరెడ్డి బంధువులు, ఆయన మిత్రులు డైరెక్టర్లుగా మరికొన్ని కంపెనీలు ఏర్పాటు చేశారు. నైమిషారెడ్డి, సత్యనారాయణరెడ్డి గొలుగూరి ఇద్ద రూ 'గీతా ఆటో మోటివ్స్' అనే సంస్థకు డైరెక్టర్లుగా ఉన్నారు. (గీత సీఎం రేవంత్‌రెడ్డి సతీమణి పేరు).

నైమిషారెడ్డి, సత్యనారాయణరెడ్డి గొలుగూరి డైరెక్టర్లుగా 'క్యామెరాన్ ఫూడ్స్' పేరుతో మరో కంపెనీ కూడా ఉన్నది. సత్యనారాయణరెడ్డి గొలుగూరి డైరెక్టర్‌గా 'మ్యాక్స్‌బిన్ ఫార్మా' అనే కంపెనీ ఏర్పాటు చేశారు. ఇందులో దివ్య మయూర్ సింగం, వాసుబాబు వజ్జ, దుంప భరత్‌రెడ్డి డైరెక్టర్లుగా ఉన్నారు. మ్యాక్స్‌బిన్ ఫార్మా కంపెనీకి మాదాపూర్‌లో రిజిస్టర్డ్ ఆఫీసు ఉన్నట్టు చూపించారు. రేవంత్‌రెడ్డి అల్లుడు సత్యనారాయణరెడ్డి గొలుగూరి, ఆయన తండ్రి వెంకట్‌రెడ్డి గొలుగూరి, వీరి మరో కుటుంబసభ్యుడు రామకృష్ణారెడ్డి గొలుగూరి డైరెక్టర్లుగా 'నియో ప్రైడ్ ఫార్మాస్యుటికల్స్' పేరుతో మరో కంపెనీ ఏర్పాటు చేశారు. రేవంత్‌రెడ్డి వియ్యంకుడు వెంకట్‌రెడ్డి గొలుగూరి 'నెక్సెస్ ఫీడ్స్', 'నాన్సీ ఇండస్ట్రీస్ లిమిటెడ్', 'నొవాల్టీ రెడ్డి అండ్ రెడ్డి మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్' కంపెనీల్లో కూడా డైరెక్టర్‌గా ఉన్నారు. 'ఎస్‌వీఎస్ ఫార్మా', 'ఆదిత్య నరసింహ ఫార్మసీ', 'హీల్ లైఫ్ హెల్త్' పేరుతో మరిన్ని కంపెనీలు ఉండగా వీటిలో సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి నేరుగా లేకపోయినా వీరి కంపెనీల్లో డైరెక్టర్లుగా ఉన్న బొమ్మ నరేందర్‌రెడ్డి, దుంప భరత్‌రెడ్డి, ప్రభావతి దుంప తదితరులు డైరెక్టర్లుగా ఉన్నారు. వీళ్లు డైరెక్టర్లుగా ఉన్న మరిన్ని కంపెనీలు కూడా ఉన్నాయి. రేవంత్‌రెడ్డి అల్లుడు, కుటుంబసభ్యులు, వారి స్నేహితుల పేర్లతో ఉన్న కంపెనీలు దాదాపు 3 నుంచి 4 ఏండ్లలోనే పుట్టుకొచ్చాయని తెలుస్తున్నది. రిజిస్టర్ ఆఫ్ కంపెనీస్ వెబ్‌సైట్‌లో ఈ విషయాలు స్పష్టమవుతున్నాయి. ఆయా ఫార్మా కంపెనీలు ఇటీవల ఏర్పాటయ్యాయని, ఎలాంటి ఉత్పత్తికాని, వ్యాపారాలు కాని మొదలు పెట్టలేదని పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. వీటిలో కొన్ని సూట్‌కేస్ కంపెనీలు కూడా ఉన్నాయని విశ్లేషకులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఈ కంపెనీల ఏర్పాటు క్లిప్పింగ్‌లను జతచేస్తూ పలువురు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి 'ఆయా కంపెనీల కోసమే సీఎం భూ సేకరణ ప్రయత్నాలు' అని పేర్కొంటున్నారు. ఫార్మా క్లస్టర్ల ఏర్పాటుపై సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన బంధువులు ముందునుంచే వ్యూహాత్మకంగా ఉన్నారని అటు ఫార్మావర్గాలతో పాటు, కాంగ్రెస్ నేతలు కూడా చెప్తున్నారు.

సేకరణ పూర్తికాకుండానే రోడ్లు, విద్యుత్తు స్తంభాలు

కొడంగల్ ఫార్మా క్లస్టర్‌కు సంబంధించి భూ సేకరణ ఇంకా పూర్తికాకుండానే ప్రభుత్వం సర్వే నిర్వహించడం, లే అవుట్లు చేయడం, విద్యుత్తు స్తంభాలు వేయడం, రోడ్లు వేయడం లాంటి పనులు చేపట్టింది. దీనిద్వారా భూ సేకరణ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని చెప్పకనే చెప్తున్నది. ప్రైవేట్‌గా రైతుల నుంచి భూములు సేకరించేముందు వారిలో భూములు ఇవ్వకతప్పదన్న భావన కల్పించేందుకు రోడ్లు, ఇతర పనులు కూడా సమాంతరంగా చేపట్టినట్టు తెలుస్తున్నది. వీలైనంత త్వరగా.. భూ సేకరణ పూర్తిచేయాలనే లక్ష్యంతో సీఎం ముందుకు సాగుతున్నట్టు తెలుస్తున్నది. భూ సేకరణ ప్రక్రియ వేగంగా చేయాలని సీఎంవో నుంచి ఒత్తిడి ఉన్నట్టు కొన్ని అధికారవర్గాలు చెప్తున్నాయి.

కంపెనీ	డైరెక్టర్లు
గీత ఆటోమోటివ్స్	సత్యనారాయణరెడ్డి గొలుగూరి, నైమిషారెడ్డి (సీఎం రేవంత్ అల్లుడు, కూతురు)
క్యామెరాన్ ఫుడ్స్	సత్యనారాయణరెడ్డి గొలుగూరి, నైమిషారెడ్డి (సీఎం రేవంత్ అల్లుడు, కూతురు)
మ్యాక్స్‌బిన్ ఫార్మా	సత్యనారాయణరెడ్డి గొలుగూరి, దివ్య మయూర్ సింగం, వాసుబాబు వజ్జ, దుంప భరత్ రెడ్డి
నియో ప్రైడ్ ఫార్మాస్యూటికల్స్	సత్యనారాయణరెడ్డి గొలుగూరి, వెంకట్‌రెడ్డి గొలుగూరి (రేవంత్ వియ్యంకుడు), రామకృష్ణారెడ్డి గొలుగూరి
నెక్సెస్ ఫీడ్స్	వెంకట్‌రెడ్డి గొలుగూరి
నాన్సీ ఇండస్ట్రీస్ లిమిటెడ్	వెంకట్‌రెడ్డి గొలుగూరి
నొవాల్టీ రెడ్డి అండ్ రెడ్డి మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్	వెంకట్‌రెడ్డి గొలుగూరి
ఎస్‌వీఎస్ ఫార్మా, ఆదిత్య నరసింహ ఫార్మసీ, హీల్ లైఫ్ హెల్త్	బొమ్మ నరేందర్‌రెడ్డి, దుంప భరత్‌రెడ్డి, ప్రభావతి దుంప (సత్యనారాయణరెడ్డి గొలుగూరి బంధువులు, సన్నిహితులు)

ఈ కంపెనీలు పుట్టింది ఎప్పుడు : 3-4 ఏండ్లలోనే ★ వీటిలో ఉత్పత్తి జరుగుతున్నదా? : లేదు వ్యాపారాలు సాగుతున్నాయా ?: లేదు ★ వీటిలో ఉన్న మరిన్ని సంస్థలు : సూట్‌కేస్ కంపెనీలు ఫార్మా క్లస్టర్లపై ముందునుంచే వ్యూహాత్మకం ★ లక్ష్యం: వీలైనన్ని ప్రభుత్వ భూముల్లో పాగా

మంగళవారం ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో ఎంపీలు బీవకొండ దామోదరరావు, కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు

మొదటిపేజీ తరువాయి...

పార్టీనేత పుట్టా విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం ప్రభుత్వం సాగిస్తున్న అవినీతి అరాచకాన్ని ఎండగడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. బావమరిది కోసం అమృత్ టెండర్ల ద్వారా అమృతం పంచి ప్రజలకు విషం పంచి, అల్లుడి ఫార్మా కంపెనీ కోసం కొడంగల్ ప్రజలను బలిపెట్టి భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కు బీజేపీ రక్షణ కవచంగా ఉన్నదని ఆరోపించారు. 11 నెలల రేవంత్ అవినీతిపాలనలో ఒక్క విమర్శ కూడా చేయకపోవడమే అందుకు నిదర్శనమని తెలిపారు.

> *మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు దండుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ. 300 కోట్ల ప్రకటనలు ఇచ్చింది. వానకాలం రైతుబంధును రేవంత్ సర్కార్ ఇప్పటికే ఎగ్గొట్టింది. రుణమాఫీకి, పింఛన్లకు, తులం బంగారానికి, మహిళలకు రూ. 2,500 ఇచ్చేందుకు డబ్బుల్లేవు కానీ మహారాష్ట్రలో వందల కోట్లు ఖర్చు పెడుతున్నది. -బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

'అమృత్' అవినీతిపై నిగ్గుతేల్చాలి

అమృత్ టెండర్లలో భారీ అవినీతి జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించాలని కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కోరినట్టు చెప్పారు. బావమరిదికి అమృతం పంచి అర్హతలేని కంపెనీకి రూ. 1,137కోట్ల వర్క్‌లు కట్టబెట్టారని ధ్వజమెత్తారు. అర్హతలేని, అడ్రస్‌లేని బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన శోధ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ వర్క్ కట్టబెట్టారని తెలిపారు. ఆ కంపెనీకి 2020-21లో వచ్చిన లాభం కేవలం రూ. 2.5 కోట్లేనని వివరించారు. ఐహెచ్‌పీ అనే సంస్థ బాంబే, నేషనల్ స్టాక్ ఎక్స్‌చేంజ్‌లకు రాసిన లేఖ ఆధారంగా ఈ విషయం వెలుగు చూసిందని ఆయన వివరించారు. రూ. 900 కోట్ల ప్యాకేజీకి సంబంధించిన పనుల్లో తాము 20 శాతం పనులు మాత్రమే చేస్తున్నామని, మిగితా పని శోధ కన్‌స్ట్రక్షన్స్‌తో కలిసి చేస్తున్నామని ఐహెచ్‌పీ పేర్కొన్న విషయాన్ని బయటపెట్టారు. కేవలం రూ. 2 కోట్ల నికర లాభం ఉన్న కంపెనీకి వందల కోట్ల టెండర్లను సీఎం కట్టబెట్టారని స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ పేర్కొనే క్రోనీ క్యాపిటలిజానికి అమృత్‌టెండర్ల గోల్‌మాల్ చక్కని ఉదాహరణ అని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన నేరంపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పదవులు పోవడం ఖాయమని జోస్యం చెప్పారు. తెలంగాణ ఏటీఎం నుంచి కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర ఎన్నికల్లో డబ్బు వరద పారిస్తున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం దీనిని అడ్డుకోవాలని కోరారు. తెలంగాణలో మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నామని మహారాష్ట్రలో రాహుల్‌గాంధీ చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు.

ప్రధానికి ఏం అడ్డం వస్తున్నది?

పార్లమెంట్ ఎన్నికలప్పటి నుంచి కాంగ్రెస్ హై కమాండ్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని చెప్తున్న ప్రధాని మోదీ ఇప్పటిదాకా చర్యలెందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ఏటీఎం అయితే కేంద్రం ఏం చేస్తున్నది? ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్ల మీద చర్యలు తీసుకోకుండా ప్రధాని మౌనంగా ఎందుకు ఉన్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

బాజాప్తా ఢిల్లీకి వస్తం..భరతం పడతాం

అమిత్ పథకం కుంభకోణంపై కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు అన్ని ఆధారాలతో వివరించామని కేటీఆర్ తెలిపారు. ఈ నెల 25 నుంచి పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయని, ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తామన్నారని తెలిపారు. టెండర్లు రద్దు అయ్యేదాకా విడిచిపెట్టేది లేదని తేల్చి చెప్పారు. కేటీఆర్‌కు ఢిల్లీలో ఏం పని అని మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. బాధ్యతాయుత ప్రతిపక్షంగా తాము బాజాప్తా ఢిల్లీకి వస్తామని, ఇప్పుడే కాదు ఇక నుంచి వరుసగా వస్తాం. రేవంత్ సర్కార్ అవినీతి బండారాన్ని బయటపెడతామని తేల్చి చెప్పారు. 11 నెలల పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి 26సార్లు ఢిల్లీకి వచ్చారని, వాటితో రాష్ట్రానికి కనీసం 16 పైసలు కూడా రాలేదని విమర్శించారు. 'మేం ఢిల్లీకి వస్తే మీకు ఎందుకు భయం. బాజాప్తా ఢిల్లీకి వస్తం. మీ భరతం పడ్తాం. విడిచిపెట్టేది లేదు' అని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను చీల్చి చెండాడుతుంటే ప్రభుత్వానికి భయం పట్టుకున్నదని పేర్కొన్నారు. సీఎం, రెవెన్యూ మంత్రి స్కాములను బయటపెడుతూనే ఉంటామని, ఢిల్లీకి వస్తూనే ఉంటామని, అవినీతిని ఎండగడుతూనే ఉంటామని పేర్కొన్నారు.

చీకట్లో కలుస్తున్నదెవరో అందరికీ తెలుసు

పదేపదే ఢిల్లీకి వెళ్తున్న రేవంత్‌రెడ్డి, పొంగులేటి చీకట్లో ఎవరిని కలుస్తున్నారో అందరికీ తెలుసని కేటీఆర్ పేర్కొన్నారు. కోహినూర్ హోటల్‌లో రహస్యంగా వెళ్లి అదానీతో కలిసి కాళ్లు పట్టుకున్నారో, లేదో పొంగులేటి చెప్పాలని డిమాండ్ చేశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడి జరిగి 5 వారాలైంది. దీనిపై ఇప్పటి వరకు ఈడీ కానీ, మంత్రికానీ నోరు విప్పలేదు. కారణం ఏమిటి? కౌంటింగ్ మిషన్స్ వెళ్లాయని మీడియా కోడైకూసింది. అయినా ఇప్పటికీ ఎటువైపు నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడం వెనుకున్నది బహిరంగ రసహ్యమేనని పేర్కొన్నారు.

గోట్ పేటెంట్ కాంగ్రెస్‌దే

రేవంత్ ప్రభుత్వం ఎమ్మెల్యేలను గొర్రెల్లా కొనుగోలు చేస్తున్నదని కేటీఆర్ ఆరోపించారు. 'గోట్' రికార్డు కాంగ్రెస్ పార్టీదేనని ఎద్దేవా చేశారు. ఇందిరాగాంధీ కాలం నుంచి ఇప్పటి వరకు అయారాం గయారాం సంస్కృతికి ఆద్యులు కాంగ్రెస్ వాళ్లేనని పేర్కొన్నారు. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే గోట్‌మండీ (గొర్రెల సంత)కి రావాలని కోరారు. బీఆర్ఎస్ నుంచి నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలను సీఎం రేవంత్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి కండువాలు కప్పారని మండిపడ్డారు.

రేవంత్‌కు బీజేపీ రక్షణ కవచం

తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి గురించి ఏం చెప్పినా ఆయనకు రక్షణ కవచంగా బీజేపీ నిలబడుతున్నదని తెలిపారు. రేవంత్‌రెడ్డి అవినీతిని బీజేపీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీజేపీ నుంచి గెలిచిన 8 మంది ఎంపీలు, రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రి వర్గంలో ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి ఒక్కరోజైనా అవినీతిపై మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఐదు వారాల క్రితం మంత్రి పొంగులేటిపై ఈడీ దాడి చేస్తే ఇప్పటికి వరకు ఈడీ, కేంద్రం, మంత్రి ఎవరూ స్పందించకపోవడానికి కారణమేమిటని నిలదీశారు.

కేసులకు భయపడేది లేదు

'నేను ఢిల్లీ నుంచి నేరుగా హైదరాబాద్ వెళ్తున్నాను. నన్నేమైనా చేయదలచుకుంటే నిరభ్యంతరంగా చేసుకోవచ్చు' అని కేటీఆర్ పేర్కొన్నారు. తనపై ఎటువంటి విచారణనైనా చేసుకోచ్చని, ఎన్ని సంస్థల ద్వారా విచారణ చేసుకున్నా తనకేమీ అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయం ఇప్పటికే చెప్పానని, తమకు ఉద్యమాలు, పోలీస్ స్టేషన్లు, జైళ్లు కొత్తకాదని కేటీఆర్ తేల్చి చెప్పారు.

రేవంత్ పాలనలో తెలంగాణ ఆగం

'పసలేని, పనికిరాని పాగల్ పాలనలో తెలంగాణ ఆగమైతున్నది. కుటుంబ దాహం కోసం తన ప్రాంతంపై కుట్రలు చేస్తున్న ముఖ్యమంత్రిపై లగచర్ల లగాయించి ఎదురొడ్డి పోరాడుతన్నది' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మంగళవారం ఎక్స్‌వేదికగా సర్కారు వైఖరిని తూర్పారబట్టారు. హైడ్రా దౌర్జన్యాలపై జనం తిరుగుబాటు చేసున్నారని పేర్కొన్నారు. మూసీలో ఇండ్ల కూల్చివేతలపై బాధితులు దుమ్మెత్తిపోస్తున్నారని, ధాన్యం కొనుగోళ్లు, మద్దతు ధర కోసం రైతన్నలు రోడ్డెక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిల కోసం సర్పంచులు, మాజీ సర్పంచులు నిరసన తెలుపుతున్నారని, ఉపాధిని దూరం చేసిన అసమర్థ ప్రభుత్వంపై నేతన్నలు ధిక్కారం ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. ఆర్థిక సాయంతో ఆదుకోవాలని ఆటోడ్రైవర్లు మహాధర్నాకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. గ్రూప్స్ పరీక్షల నిర్వహణపై విద్యార్థిలోకం భగ్గుమంటున్నదని, ఫార్మా కోసం భూములు లాక్కోవద్దని అన్నదాత కన్నెర్రజేస్తున్నదని, గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల బైఠాయింపు, కులగణనలో అడుగుతున్న ప్రశ్నలపై అన్నివర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నదని పేర్కొన్నారు. వెరసి తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ సర్కారు వైఖరిపై తిరగబడుతున్నదని కేటీఆర్ పేర్కొన్నారు.

పెట్టుబడులు తరలించే కుట్ర

రాష్ట్రంలో పాలన చేతగాని సర్కార్ కొనసాగుతున్నదని కేటీఆర్ దుయ్యబట్టారు. హైదరాబాద్‌ను నాలుగు ముక్కలు చేయాలన్నదే రేవంత్‌రెడ్డి ఉద్దేశమని ఆరోపించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసి తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు బీజేపీ పాలిత రాష్ట్రాలకు తరలించే కుట్ర దాగి ఉన్నదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎలాగైనా విఫల ప్రయోగంగా మార్చాలన్నదే కాంగ్రెస్, బీజేపీ ఎత్తుగడ అని, దాన్ని అమలు చేయడానికి రేవంత్‌రెడ్డి శాయశక్తులా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

భూమికి భూమి ఇవ్వాల్సిందే!

- ఫ్యూచర్ సిటీకి 300 ఫీట్ల రోడ్డు అవసరమా?
- సీఎం రేవంత్‌రెడ్డి పునరాలోచించుకోవాలి
- రైతులకు న్యాయం చేయకుంటే నిలదీస్తాం
- మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి



అగర్‌మియాగూడలో రైతులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న సబిత

కందుకూరు, నవంబర్ 12: సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుల దగ్గర తీసుకుంటున్న భూమికి బదులుగా భూమి ఇవ్వాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.ఫ్యూచర్ సిటీ రోడ్డుకు భూములు కోల్పోతున్న రైతులు మండల పరిధిలోని అగర్‌మియగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఫ్యూచర్ సిటీకి 300ఫీట్ల రోడ్డు అవసరమా ? అని సీఎం రేవంత్‌రెడ్డి పునారాలోచించాలని కోరారు. అటు పక్క నాగార్జునసాగర్, ఇటు పక్క శ్రీశైలం జాతీయ రహదారులు మధ్యలో తిమ్మాపూర్ రోడ్డు ఉండగా.. ఈ రోడ్డు ఎందుకని ప్రశ్నించారు. ఎకరాకు రూ.4 కోట్లకు పైగా ధర పలుకుతుంటే రూ. 19 లక్షలు నష్టపరిహారం ఇస్తామంటే న్యాయమా? అని తెలిపారు. చట్టంలో మార్పు తీసుకువచ్చి మార్కెట్‌రేటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే మాజీ సీఎం కేసీఆర్ ఫార్మాసిటీ కోసం సేకరించిన 15 వేల ఎకరాల నుంచి భూమికి భూమి ఇవ్వాలని కోరారు. రైతులకు న్యాయం జరగకుంటే ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. సొంత నియోజకవర్గంలో రైతులకు న్యాయం చేయలేని సీఎం రేవంత్ రాష్ట్ర రైతులకు ఏం చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని బీఆర్ఎస్ పార్టీపై నిందలు వేయడం తగదని తెలిపారు. మాజీ సర్పంచ్ ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మాజీ మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మాజీ చైర్మన్ ర్యాపాకు ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

భూములు ఇవ్వం

ఫ్యూచర్ సిటీకి రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వం మా భూములను గుంజుకోవాలని చూస్తున్నది. ఎట్టి పరిస్థితుల్లో భూములను ఇవ్వం. నాకున్న 3ఎకరాల్లో 2ఎకరాలు రోడ్డుకు తీసుకుంటున్నారు. ఎకరంలో వ్యవసాయం చేస్తే పూట గడవదు. ప్రభుత్వ నిర్ణయాన్ని వాపస్ తీసుకోవాలి.

- ద్యాసాని సుధాకర్‌రెడ్డి, అగర్‌మియాగూడ

రైతుల ఉసురుతగుల్తది

సీఎం రేవంత్‌రెడ్డి పేదల పొట్టకొట్టాలని చూస్తుండ్రు. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. రుణమాఫీ చేయలేదు.. రైతు బంధు ఇవ్వలేదు..నీవు రైతు బిడ్డవు. రేవంత్‌రెడ్డికి రైతులే బుద్ధి చెబుతారు. వారి ఉసురు తగలుతుంది.

- నారాయణ, అగర్‌మియాగూడ

రేవంత్ మీదనే కేసు పెట్టాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి

మహబూబాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): కేసులు పెట్టాల్సింది అమాయక గిరిజన రైతులపై కాదని, ఫార్మా కంపెనీకి భూములు ఇచ్చేది లేదని చెప్పినా వినకుండా అధికారులను ఉసిగొల్పుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీద నమోదు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్ల రైతుల తిరుగుబాటుకు సీఎం రేవంత్‌రెడ్డే నైతిక బాధ్యత వహించాలని సూచించారు. అరెస్ట్ చేసిన గిరిజన రైతులను బేషరతుగా విడుదల చేసి సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా సీఎం పాలన ఉన్నదని విమర్శించారు. రేవంత్ చెప్పిన పనులు చేయనందుకు ఐఏఎస్, ఐపీఎస్‌లను 11 సార్లు బదిలీలు చేశారని ఆరోపించారు.

పంతాలకు పోవద్దు

రైతుల మాట విను: డీకే అరుణ

వికారాబాద్, నవంబర్12: తమ ప్రాంతంలో ఫార్మా కంపెనీ వద్దని రైతులు చెప్పున్న మాటను సీఎం రేవంత్‌రెడ్డి వినాలని, పంతాలకు పోవద్దని బీజేపీ ఎంపీ డీకే అరుణ సూచించారు. లగచర్ల ఘటన నేపథ్యంలో మంగళవారం వికారాబాద్‌లో ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డితో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. 'కలెక్టర్‌పై దాడి విచారకరమని పేర్కొన్నారు. ఫార్మా కంపెనీ పేరుతో అమాయక రైతులను అరెస్టు చేయవద్దని సూచించారు.

లగచర్ల రైతులకు అండగా ఉంటాం

తెలంగాణ ఉద్యమ వేదిక

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ) : లగచర్ల ఘటనను అధికారులపై దాడి అనకూడదని వికారాబాద్ కలెక్టర్ స్వయంగా ప్రకటించినా జిల్లా అధికారులు ధర్నాలెందుకు చేస్తున్నారని తెలంగాణ ఉద్యమ వేదిక ప్రశ్నించింది. ప్రభుత్వ అధికారులు ప్రజలకు అనుకూలంగా ఉండాలి కానీ, భూ దోపిడీ వ్యవస్థకు అనుకూలంగా ఉండొద్దని మంగళవారం ఒక ప్రకటనలో సూచించింది. ఫార్మా కంపెనీ తమకొద్దని లగచర్ల రైతులు ఎన్నో రోజులుగా విజ్ఞప్తి చేస్తున్నా ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించిస్తున్నదని పేర్కొంది. దీంతో ఏమీ చేయలేని స్థితిలో రైతులు ఆగ్రహానికి గురయ్యారని వెల్లడించింది. రైతుల పక్షాన తెలంగాణ ఉద్యమ వేదిక ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నదని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోరాటాల రామన్న వెల్లడించారు. రైతులకు న్యాయం జరిగేదాకా పోరాటాలు చేస్తామని స్పష్టంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల మాట వినాలని, వారి భూముల జోలికి రావొద్దని సూచించారు.

లగచర్ల దాడికి రేవంత్‌దే బాధ్యత

- ప్రజలకు సీఎం క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ శాసనమండలి పక్షనేత మధుసూదనాచారి, ఆర్ఎస్పీ
- లగచర్లకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

పూడూరులో చన్గోముల్ పోలీస్ స్టేషన్ వద్ద విలేకరులతో మాట్లాడుతున్న శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి. చిత్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, శుభప్రద్‌పటేల్, కార్తీక్‌రెడ్డి తదితరులు

పూడూరు, నవంబర్ 12: వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై రైతుల దాడి ఘటనకు సీఎం రేవంత్‌రెడ్డి వైఖరే కారణమని, ఈ ఘటనకు ఆయనే బాధ్యత వహించాలని శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. లగచర్ల రైతులను పరామర్శించేందుకు బీఆర్